లేకపోనుగదా!! ఆ పెరిగిన డిటెక్టివులందరికీ మాసిరమ్మంటే కాల్చివచ్చే రకం అసిస్టెంటు ఉన్నారే!

రామారావు తిరిగి ఆ పెద్దమనిషిని ప్రశ్నించాడు. "ఆ దొంగ అలా పారిపోతుంటే యాగపేంటనే వాడమీద పడి గికి మెడ పట్టుకోక, ఊరికే కేకలేసి వాడు పారిపోవటానికి అవకాశమెందుకిచ్చారు?"

ఆ పెద్దమనిషి ఏమీ సమాధానమివ్వక తలవంచుకొన్నాడు. ఇంతలో ఆ గుంపులోంచి ఎవరో అన్నారు. "అంత పెద్ద రాజతో అలా మాటాడగలరు?"

ఈ మాటలతో ఆ పెద్దమనిషి, రామారావు ముఖం చూశాడు.

ఆయన కోపంగా గుంపువైపు చూసి, రామారావు వైపు తిరిగి అడిగాడు "నిశ్చింతగా ప్రశ్నిస్తున్నారు గదా! ఇంతకీ మీరెవరు?"

రామారావు కొంతకాలం నిశ్శబ్దము వహించాడు. ఎవరైనా తనని ప్రశ్నించడానికి లేదు తన అభిమాన డిటెక్టివ్ లంతా ఎప్పుడూ, ఎక్కడా, ఎవరైనా ఎలాంటి ప్రశ్న అడిగినా వారంతా ఎంతో నమ్రతతో సమాధానాలిస్తారే! ఎంత పెద్ద పెద్ద పోలీసు ఉద్యోగులు సైతం వారికెంతో గౌరవిస్తారే! వారినెవరయినా కూడా ఇంతవరకు "మీరెవరు?" అని అవమానించగలిగారా?"

తన వద్ద ప్రశ్నించినందుకు రామారావుకు ఆ పెద్దమనిషిమీద ఆగ్రహం వచ్చింది. కాని డిటెక్టివులు ఎంతో ఓరిమితో పని చేయాల్సి ఉంటుందని తన అభిమాన డిటెక్టివులంతా ఏదో ఒక సందర్భంలో తమ అసిస్టెంట్లతో చెప్పగా తాను చదివాడు కూడాను. అందుకని ఇక తన మొదటి కేసాయెను అటువంటి అతి ప్రయత్నం మీద తన ఆగ్రహాన్ని అణచిపెట్టుకున్నాడు రామారావు.

అయితే యిప్పుడేం చెయ్యాలి? రామారావు తీవ్రంగా ఆలోచించసాగాడు. ఆ దొంగను పట్టుకోవాలి! ఆ గజదొంగ కేసును పరిష్కరించాలి! ప్రఖ్యాత డిటెక్టివ్ రామారావు ఘనతను, శక్తి, సామర్థ్యాలను ప్రపంచానికి చాటాలి! అప్పుడా పెద్దమనిషి తన కాళ్లమీద గాకపోయినా చేతుల మీద పడి క్షమాపణ చెప్పుకోవాలి!

ఈ ఆలోచనలతో రామారావు ఆ గుంపులోంచి బయట పడ్డాడు. ఆ పెద్దమనిషి పర్సు పోగొట్టుకొని ఇంకా పది నిమిషాలన్నా కాలేదు. ఆ దొంగ, పోలీసుకూడా యీ సందులోంచే పరుగెత్తారుగదా! ఈ సరికి మహా అయితే ఓ నాలుగు ఫర్లాంగులు పోయి ఉండవచ్చును. తాను ఆ సందులో దూసుకుపోతే పోలీసుకన్నా ముందుపోయి ఆ గజ

(49 వ పేజీ చూడండి)


# మీ పిల్లలకు
# ఆరోగ్యము, బలము

పిల్లలు తమ శక్తిని అతిశ్రమంగా వ్యయం చేసుకుంటారు. స్కూలు పని పిల్లను ఆటలవల్లను వారి బలం త్వరగా వ్యయమవుతుంది. ఈ శక్తిని పూర్తి చేయడానికి, దరిమిలా ఎదుగుదలకూ, బలవత్వాలకు తోడ్పడడానికి, భోజన వేళలలోనూ రాత్రిళ్లు పడుకొనబోయే ముందున్నూ వారికి "ఓవల్‌టైన్" పానీయం క్రమం తప్పకుండా అలవాటు చేయండి.

"ఓవల్‌టైన్"లో పరిశుద్ధమైన ఆహార ద్రవ్యములూ, అవసరమైన విటమినులూ చేర్చబడ్డాయి. అది చాలా పుష్టికరమైనది. జీర్ణకారి. ఇతర ఆహారాలుగూడా సులభంగా జీర్ణమయ్యేందుకు తోడ్పడుతుంది. పిల్లలకు "ఓవల్‌టైన్" వాసన, రుచీ ఇష్టము.




సిలోన్ రేడియో మీద ఓవల్‌టైన్ అమెచూర్ కాలక్షేపం వినండి. (హిందీ. 41 72 మీటర్లు) శనివారములు రాత్రి 8 నుండి 8-30 గం. లు (ఇంగ్లీషు – 9520 కిలో సైకిల్సు, 31 మీటర్లు) ఆదివారములు రా. 8 నుండి 8-30 గం. లు.

ప్రతి డబ్బాలో ఆరోగ్యమున్నది
# ఓవల్‌టైన్

డిస్ట్రిబ్యూటర్లు:
గ్రాహమ్స్ ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

1V.5

